క్లుప్తంగా

ధర్నాను విజయవంతం చేయాలి

కొండమల్లేపల్లి : ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇళ్ల సాధన కోసం ఈనెల 9న హైదరాబాద్‌లో చేపట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారి అయిలయ్య పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ మండల కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ఆయా మండలాల కార్యదర్శులు నల్లా వెంకటయ్య, ఉడుగుండ్ల రాములు, పెరిక విజయ్‌కుమార్, లక్ష్మణ్‌నాయక్, సత్యనారాయణచారి, ఎండి.రహీం తదితరులు పాల్గొన్నారు.

కేన్సర్‌పై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న క్లబ్ సభ్యులు

దేవరకొండ : కేన్సర్ పై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు రంజిత్‌కుమార్ అన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వరల్డ్ కేన్సర్‌డే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రోజు వారి దినచర్యలో భాగంగా ప్రతి రోజూ వ్యాయామం చేయడంతో పాటు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కేన్సర్ నివారణకు తీసుకోవాల్సిన పలు అంశాలపై విద్యార్థులకు వివరించారు. అనంతరం ఎల్‌ఈఓ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన, బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామరాజు, గాజుల రాజేష్, ఎగిడిమర్రి శ్రీనివాసులు ,రమాదేవి, బాల, అలివేలు, లింగమయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయాలని వినతి



వినతి పత్రం అందజేస్తున్న ఆప్ నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : సంవత్సర కాలంగా నిలిచిన కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు పునరుద్ధరించాలని కోరుతూ ఆమ్‌ఆద్మీ పార్టీ(ఆప్) ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కేశ రవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకుడు కుతుబుద్దీన్ మాట్లాడుతూ ఏరియా ఆస్పత్రితో ఉచితంగా చేసే ఆపరేషన్లు చేయకపోవడంతో పేద, మధ్యతరగతి ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో వేలల్లో ఖర్చు చేసి ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంట ఆ పార్టీ నాయకులు అశోక్, ప్రవీణ్‌కుమార్, వరప్రసాద్, నాగేందర్‌నాయక్ ఉన్నారు.

అంధత్వ నివారణకే 'కంటి వెలుగు'



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

హాలియా : అంధత్వ నివారణకే రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందని సర్పంచ్ వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం అనుముల మండలంలోని హజారిరెడ్డిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఫోరం జిల్లా అధ్యక్షుడు రావుల రాంబాబు, ఉప సర్పంచ్ షేక్ జబీన్ జలీల్, నాయకులు వహాబ్, కార్యదర్శి గిరి, డాక్టర్లు రామకృష్ణ, నవీన్, వైద్య సిబ్బంది వెంకటేశ్వర్లు, సైదులు, సుదర్శన్, నాగరాజు, సుమతి, కళావతి, సరోజ, ఆశ వర్కర్లు భాగ్యలక్ష్మి, ఐలావతి, ధనమ్మ, వాహిదా, అంగన్‌వాడీ టీచర్లు శ్రీదేవి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

కొండమల్లేపల్లిలో ట్రెండ్స్ స్టోర్ ప్రారంభం



కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఇటీవల ట్రెండ్స్ తన నూతన స్టోర్‌ను ప్రారంభించింది. ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వాహకులు ఆఫర్లు ప్రకటించారు. ప్రారంభోత్సవ ఆఫర్ కింద రూ.3,999 షాపింగ్‌పై, రూ.2,999 కొనుగోళ్లపై ఆఫర్లు ప్రకటించింది.

నేటి నుంచి ముత్యాలమ్మ తల్లి జాతర

- వేలాదిగా తరలిరానున్న భక్తులు
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ
- గిరిజనులకు ఆరాధ్య దైవం
- ఆకట్టుకోనున్న ప్రభల ప్రదర్శన



కొలువై ఉన్న ముత్యాలమ్మ దేవత



ముస్తాబైన దేవాలయం

పెద్దవూర : కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతున్న రామన్న గూడెం తండా వద్ద ఉన్న ముత్యాలమ్మ తల్లి జాతరా నేటి (మంగళవారం) నుంచి ప్రారంభం కానుంది. ఇప్పటికై ఆలయాన్ని అత్యంత సుందరంగా తీర్చిదింది ఆలయ కమిటీ. నాగార్జున సాగర్ – హైదరాబాద్ ప్రధాన రహదారిపై రామన్నగూడెం తండా వద్ద ఈ జాతరను రథసప్తమి తర్వాత రెండో మంగళవారం రోజున ఈ జాతరను నిర్వహించటం ఆనవాయితీగా వస్తుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో సుంకిశాల గ్రామ ముంపునకు గురైన సందర్భంలో అప్పట్లో సుంకిశాల గ్రామంలో కొలువై ఉన్న ముత్యాలమ్మ దేవత ప్రాజెక్టులో ముంపునకు గురవడంతో మొదట మండలంలోని పర్వేదుల సమీపంలోని అటవీ ప్రాంతాంలో అమ్మవారిని ప్రతిష్ఠించారు. కానీ అటవీ ప్రాంతంలో సరైన మౌలిక వసతులు లేకపోవడంతో ఆ తర్వాత ఆ దేవతను గిరిజనులు తీసుకొచ్చి రామన్నగూడెం తండా సమీపంలో రహదారి పక్కన ప్రతిష్ఠించినట్లు చెప్పుకుంటారు. అప్పటి నుంచి నలభై ఏళ్లుగా ఈ జాతరను అత్యంత వైభవంగా గిరిజనులు, గిరిజనేతరులు నిర్వహిస్తారు.

వైభవంగా ప్రభల ప్రదర్శన..

సుంకిశాల ముత్యాలమ్మ దేవతను గిరిజనులు ఆరాధ్య దైవంగా భావిస్తున్నప్పటికీ ఈ జాతరకు కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ మొక్కులను తీర్చుకుంటారు. మొక్కులు తీర్చుకునేందుకు భక్తులు ప్రత్యేకంగా అలంకరించిన ప్రభలను ఆయా గ్రామాల్లో డప్పు, వాయిద్యాలతో ఇంటింటికీ తిప్పుతూ ప్రత్యేక పూజలు చేసిన అనంతరం దేవాలయం ఎదుట నిలుపుతారు. ఈ జాతరలో అమ్మవారికి యాటలను బలివ్వడంతో మహిళలు నూతన వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచే గాక మహారాష్ట్ర నుంచి అధిక సంఖ్యలో హాజరవుతారు. అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే దేవాలయానికి రంగులు వేయడం పూర్తి కాగా, విద్యుద్దీపాలను ఏర్పాటు చేశారు.

జాతరకు ఏర్పాట్లు పూర్తి



రెండేళ్లకొకసారి నిర్వహించే సుంకిశాల ముత్యాలమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. గిరిజనులు ఆరాధ్య దైవంగా భావించే ముత్యాలమ్మ తల్లిని కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా మా తాత ముత్తాలనుంచి అమ్మవారిని కొలుస్తున్నాం. 60 ఏళ్లుగా గుడి పూజారిగా ఉంటూ నిత్యం పూజలు నిర్వహిస్తున్నాను. జాతరకు లక్షకు పైగా భక్తులు హాజరవుతారని ఆశిస్తున్నాం.

– రమావత్ లచ్చీరాంనాయక్, ప్రధాన పూజారి

వైభవంగా శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణం

హాలియా : అనుముల మండలంలోని మారేపల్లి గ్రామంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం తెల్లవారు జామున స్వామి అమ్మవార్ల తిరుకల్యాణం (తలంబ్రాలు) వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఎస్‌బీ శేషాచార్యులు ఆధ్వర్యంలో గజవాహన సేవ, గరుడ సేవ, ఆరగింపు, తీర్థప్రసాద వినియోగం పూజలు ఘనంగా జరిగాయి. అనంతరం వేదమంత్రాల నడుమ మంగళవాయిద్యాలతో శ్రీవేంకటేశ్వరస్వామి తిరుకల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు తలంబ్రాల బియ్యాన్ని తెచ్చి దేవుడికి సమర్పించారు. ఆలయ చైర్మన్ గడిద శ్రీకాంత్‌యాదవ్, సర్పంచ్ గుండె బోయిన వెంకన్న యాదవ్- కవిత దంపతులు స్వామి వారి కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధికారి అంబటి నాగిరెడ్డి, ఆలయ పరిశీలకులు ఈసం రమేష్, కమిటీ సభ్యులు బొమ్మపాల వెంకటయ్య, ఇరుగు దిండ్ల వెంకయ్య, పద్మ, మల్లేష్, శివ, శంకరయ్య, భక్తులు తదితరులు ఉన్నారు.



మారేపల్లిలో శ్రీవేంకటేశ్వర స్వామి కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

బ్యాంక్ సేవలపై అవగాహన ఉండాలి

కొండమల్లేపల్లి : ప్రతి ఒక్కరూ బ్యాంకింగ్ రంగంపై అవగాహన కలిగి ఉండాలని విడ్స్ స్వచ్ఛంద సంస్థ సమన్వయకర్త గిరి అంకులమ్మ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బందికి సోమవారం బ్యాంకింగ్ రంగం, బ్యాంకింగ్ రంగాలు అందించే సేవలు, ఖాతాల నిర్వాహణ, డిజిటల్ లావాదేవీలు, గో- సెక్యూర్, బీమా తదితర అంశాలపై ఆమె అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉషారాణి, పీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న గిరి అంకులమ్మ

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



దేవరకొండ : ధర్నాకు తరలివెళ్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు

దేవరకొండ : ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు పల్లా దేవేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం తలపెట్టిన హైదరాబాద్ ధర్నాకు దేవరకొండ నుంచి పెద్ద ఎత్తున అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాటాడారు. వెంటనే సమస్య పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోలన చేపడుతామని హెచ్చరించారు. హైదరాబాద్‌కు తరలివెళ్లిన వారిలో మణెమ్మ, అరుణ, శ్రీదేవి, లావణ్య, భారతి, నాగమణి, పాల్గొన్నారు.

ధర్నాకు తరలిన అంగన్‌వాడీలు

కొండమల్లేపల్లి : అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోరుతూ హైదరాబాద్‌లో సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్నాలో పాల్గొనేందుకు కొండమల్లేపల్లి నుంచి అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పెద్ద సంఖ్యలో బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు శోభ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్.విజయ, పద్మ, అరుంధతి, నిర్మల, జ్యోతి, అంజలి, విజయలక్ష్మి, భారతమ్మ పాల్గొన్నారు.

పార్కులో పోలీసు నిఘా ఏర్పాటు చేయాలని వినతి

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని సుందరయ్య పార్కులో ఆకతాయిల తీరుతో మహిళలు, విద్యార్థినులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రతి రోజు సాయంత్రం పార్కులో పోలీసు నిఘా ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం బీసీ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత టూటౌన్ పోలీసులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సాయంత్రం సమయంలో సేద తీరాలని వచ్చే వారిపై ఆకతాయిలు అసభ్యకరంగా వ్యవహరిస్తున్నారని పోలీసులు నిఘా పెట్టి మహిళలకు ఇబ్బందులను తొలగించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు చేగొండి మురళియాదవ్, కుంచెం రాజ్‌కుమార్, ఆర్యవైశ్య సంఘం నాయకులు మిట్టపల్లి అశోక్, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోతు దశరథనాయక్ పాల్గొన్నారు.



టూటౌన్ ఎస్‌ఐ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేస్తున్న మహిళా సంఘం నేతలు

బీసీలకు బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం

హాలియా : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.3లక్షల కోట్ల బడ్జెట్‌లో బీసీ సంక్షేమానికి కేవలం 2శాతం మాత్రమే కేటాయించడం బీసీలపై వివక్ష ప్రదర్శించడమేనని బీసీ యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల ఆంజనేయులు యాదవ్ విమర్శించారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న జనాభాలో 54శాతం ఉన్న బీసీలకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించకుండా నామమాత్రపు కేటాయింపులతో బీసీల సంక్షేమాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు మోర మధు యాదవ్, నకిన బోయిన సతీష్ ముదిరాజ్, నాయకులు బోయపల్లి సైదులు గౌడ్, పామనగుండ్ల లాలయ్య గౌడ్, మేకల శివ యాదవ్, నాగరాజు, సైదులు యాదవ్, రాంబాబు తదితరులు ఉన్నారు.

బడ్జెట్ ప్రతుల దహనం

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని నిరసిస్తూ సోమవారం పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజులలింగం గౌడ్ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ 2.90.396లక్షల కోట్ల రూపాయలు అయితే బీసీలకు బిక్షమేసినట్లుగా రూ6,229 కోట్ల రూపాయలను కేటాయించి బీసీలను పూర్తిగా అవమానించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు సంజీవ్, వంశీ, నవీన్, మణికంఠ, సందీఫ్, అరవింద్, సాయితేజ, వెంకన్నయాదవ్, సైదులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ టౌన్ : బడ్జెట్ ప్రతులను దహనం చేస్తున్న బీసీ సంఘం నాయకులు

బడుగులను మోసం చేసేలా బడ్జెట్

చింతపల్లి : రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టిన బడ్జెట్ అని బీసీ కుల సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దావా శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హరీశ్ రావు అసెంబ్లీలో చేసిన బడ్జెట్ ప్రసంగం కేవలం కేంద్ర ప్రభుత్వాన్ని దృష్టిలో పెట్టుకొని రాజకీయ ప్రసంగంలా సాగిందన్నారు. బడ్జెట్‌లో పేదలు, బీసీలకు ఒరిగిందేమీ లేదన్నారు.

విద్యుత్ లో ఓల్టేజీ సమస్యను పరిష్కరించాలని రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులు

చింతపల్లి : మండలంలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో లో ఓల్టేజీ సమస్యను పరిష్కరించాలని బీజేపీ దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏ.టి. కృష్ణ, దేవరకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జర్పుల కల్యాణ్‌నాయక్‌లు కోరారు. సోమవారం హైదరాబాద్–నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారిపై మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శివర్ల రమేశ్‌యాదవ్, బ్రహ్మాచారి, అనీల్‌రెడ్డి, సముద్రాల నగేశ్, బొడ్డు మహేశ్, గొడుగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలని వినతి

మిర్యాలగూడ : అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని సీపీఎం జిల్లా నాయకులు వినోద్‌నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం దామరచర్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో పాపానాయక్, దయానంద్, సుభాని, కరీమా, రవి, గోపి, హనుమంతు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో వినతి

మండలంలోని ఆమనగల్లు గ్రామంలోని పేదలకు ఇంటి స్థలం, డబుల్‌బెడ్‌రూమ్‌లు నిర్మించి ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి శశిధర్‌రెడ్డి అన్నారు. సోమవారం వేములపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. గ్రామంలోని పేదలకు ఇంటి స్థలం లేదని, స్థలం ఉన్నవారు ఇళ్లు నిర్మించుకునే ఆర్థిక స్తోమత లేదన్నారు. ఈ కార్యక్రమంలో కోడిరెక్క వెంకన్న, ఏసు, వినోద్, బంటు ఎల్లయ్య, నాగేశ్వర్‌రావవు, పాపయ్య, లక్ష్మమ్మ, సావిత్రి, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.




దామరచర్ల తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

చింతపల్లి : ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి అయిలయ్య ఆరోపించారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి డిప్యూటీ తహసీల్దార్ అర్షద్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కంబాలపల్లి ఆనంద్, యాదయ్య, అమృతాచారి, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

పెద్దఅడిశర్లపల్లి : విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేశ్ ఆరోపించారు. సోమవారం పెద్దఅడిశర్లపల్లి మండల కేంద్రంలోని వసతి గృహాల్లో విద్యార్థులతో కలిసి భోజనం చేసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి మొండి చేయి చూపించిందన్నారు. విద్యార్థులకు కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రవి, రాము, శివ, సతీష్, యశ్వంత్ పాల్గొన్నారు.



హాస్టల్ విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్

గిరిజన నాయకుల ముందస్తు అరెస్ట్

పెద్దవూర : గిరిజనుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన 'చలో అసెంబ్లీ'కి తరలివెళ్తున్న గిరిజన సంఘం నాయకులను పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమావత్ సక్రు నాయక్ మాట్లాడారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు.

ఆరోగ్య ఉప కేంద్రాలకు రూ. కోటి మంజూరు

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : నియోజకవర్గ పరిధిలోని ఐదు ఆరోగ్య ఉప కేంద్రాల భవన నిర్మాణాలకు ప్రభుత్వం కోటి రూపాయాల నిధులు మంజూరు చేసినట్లు బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవరకొండ మండల పరిధిలోని పడ్మట్‌పల్లి, దేవరకొండ, డిండి మండల పరిధిలోని చెరకుపల్లి, చందంపేట మండల పరిధిలోని కంబాలపల్లి , పీఏపల్లి మండల పరిధిలోని గుడిపల్లి ఆరోగ్య ఉప కేంద్రాలకు రూ.20లక్షల చొప్పున మంజూరైనట్లు ఆయన తెలిపారు. నూతనంగా మంజూరైన ఆరోగ్య ఉప కేంద్రాలకు త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. నిధుల మంజూరుకు సహకరించిన సీఎం కేసీఆర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావులకు ఆయన ధన్యావాదాలు తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరిక

మండల పరిధిలోని కొండభీమనపల్లి కి చెందిన పలువురు సోమవారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే రవీంద్రకుమార్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి అమలు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్‌గౌడ్, హన్మంతు వెంకటేష్‌గౌడ్, మునుకుంట్ల వెంకట్‌రెడ్డి, కడారి సైదులు, తిరుపతయ్య, నేనావత్ కళ్యాణ్, బొడ్డుపల్లి కృష్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం



హాలియా : హాథ్ సే హాథ్ జోడో యాత్రలో పాల్గొన్న జైవీర్‌రెడ్డి



పెద్దవూరలో మాట్లాడుతున్న కర్నాటి లింగారెడ్డి

హాలియా : ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్దామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. 'హాథ్ సే హాథ్ జోడో' యాత్రకు మద్దతుగా సోమవారం హాలియా మున్సిపాలిటీలోని 3,4వ వార్డులో చేప్టిన ఇంటింటికి కాంగ్రెస్ కార్యాక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కేసీఆర్ పాలనపై అన్ని వర్గాల్లో అసంతృప్తి నెలకొందన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, మున్సిపల్‌ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజా రమేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, కౌన్సిలర్లు పిల్లి ఆంజనేయులు, తక్కెళ్లపల్లి సైదులు, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి వెంకట్‌రెడ్డి, ఓబీసీ అధ్యక్షుడు ఆంజనేయులు, నాయకులు రాజేందర్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, రమణారెడ్డి, సైదులు, ఏసురాజు, సుధాకర్, రమణయ్య, ఆనంద్‌కుమార్, వసంత్‌కుమార్, రంజిత్‌కుమార్, నగేశ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

పెద్దవూర : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీపీసీసీ సభ్యులు కర్నాటి లింగారెడ్డి అన్నారు. హాథ్‌సే హాథ్ జోడో యాత్రను సోమవారం ఆయన మండల కేంద్రంలో ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా లింగారెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. మండల పార్టీ అధ్యక్షుడు పబ్బు గిరి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి నాయకులు శంకర్ నాయక్, నాగరాజు, ముత్యాలరెడ్డి, చిన్న నాయక్, మోహన్, సతీష్ పాల్గొన్నారు.

మాలలు రాజ్యాధికారం దిశగా పయనించాలి

మిర్యాలగూడ టౌన్ : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించడంతో పాటు మాలలు రాజ్యాధికారం దిశగా పయనించాలని మాలమహానాడు నల్లగొండ జిల్లా అధ్యక్షుడు చింతపల్లి బాలకృష్ణ, జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి అన్నారు. సోమవారం స్థానిక సంఘం కార్యాలయంలో మాలమహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం మాలమహానాడు జిల్లా ఉపాధ్యాక్షుడిగా పట్టణంలోని చర్చి బజారుకు చెందిన నాగటి జోసెఫ్‌ను నియమిస్తూ సోమవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతపల్లి బాలకృష్ణ, జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవిలు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సమావేశంలో సంఘం మహిళా అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, నాయకులు సాయి, నగేష్, సురేష్, అనిల్‌కుమార్, రామకృష్ణ, నాగయ్య, నాగరాజు, కుమారి పాల్గొన్నారు.



నాగటి జోసెఫ్‌కు నియామకపత్రం అందజేస్తున్న బాలకృష్ణ, రవి

కుటుంబ పాలనపై ఉద్యమాలకు సిద్ధం కావాలి

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ అవినీతి, నియంతృత్వం, కుటుంబ పాలనపై ఉద్యమించేందుకు బీజేపీ కార్యకర్తలు సిద్ధం కావాలని బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ పాలక్, ప్రముఖ సినీ నటి కవిత, ప్రభారీ గోగిరెడ్డి లచ్చిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని హౌసింగ్ బోర్డులో విశ్వేశ్వర ఎస్టేట్‌లో నిర్వహించిన బీజేపీ పట్టణ కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 10వ తేదీ నుంచి 25వ తేదీ వరకు శక్తి కేంద్రాల వారిగా ఉద్యమ కార్యచరణను చేపట్టాలన్నారు. పట్టణ బీజేపీ అధ్యక్షులు దొండపాటి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ భాణావత్ రతన్‌సింగ్ నాయక్, రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తంరెడ్డి, బంటు సైదులు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సరిత, అశోక్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, గిరి, శ్యాం, సత్యప్రసాద్, మూల రాజిరెడ్డి, మణిలాల్, లాలునాయక్, అంతయ్య, శేఖర్, ఎస్‌కె జానీబాష, యాదగిరి, లక్ష్మిరెడ్డి, అశోక్, సైదులు, యాదమ్మ, వేణు, నక్క శ్రీనివాస్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతం కృషిచేయాలని బీజేపీ రాష్ట్ర నాయకురాలు, సినీ నటి కవిత అన్నారు. సోమవారం దామరచర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల పార్టీ కార్యవర్గ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. దామరచర్లలో నిరుపయోగంగా ఉన్న రైల్వే స్టేషన్‌ను పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గ్రామ యువకులు మండల కేంద్రంలో బీజేపీ రాష్ట్ర నాయకురాలు కవితకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జానకిరామిరెడ్డి, జిల్లా నాయకులు శ్రీనివాస్‌రావు, లచ్చిరెడ్డి, రతన్‌సింగ్‌నాయక్, సైదులు, విద్యాసాగర్ పాల్గొన్నారు.



అడవిదేవులపల్లి : మాట్లాడుతున్న నియోజకవర్గ పాలక్ కవిత

అడవిదేవులపల్లి : బీజేపీ కార్యకర్తలు సమష్టిగా పనిచేసి బీజేపీని అధికారంలోకి తీసుకురావాలని అసెంబ్లీ నియోజకవర్గ పాలక్, నటి కవిత అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు లచ్చిరెడ్డి, సాధినేని శ్రీనివాస్‌రావు, రతన్‌సింగ్‌నాయక్, ఎడ్ల రమేష్, సరిత, మండల పార్టీ అధ్యక్షులు పెద్దంటి ఏడుకొండలు, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని బీజేపీ జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూధన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన మండల కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ కృష్ణ,లాలునాయక్, కళ్యాణ్‌నాయక్, రాములు, అనిల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, కర్ణాకర్, గోవర్ధన్ పాల్గొన్నారు.